# చిలక చెప్పని జోస్యం

కప్పగంతుల మల్లికార్జునరావు

సోమనాథం దుప్పటి పరిచి "ఉస్సు" మంటూ కూర్చున్నాడు. మూట విప్పి పంజరాన్ని బయటికి తీశాడు. మూటలోనుంచి బయటపడ్డందుకు సంతోషంతో, పంజరంలోని చిలక పకపక నవ్వింది.

అదృష్టం చెప్పే కాగితాలను మట్టిదులిపి వరసగా తనముందు పేర్చుకొన్నాడు సోమనాథం. ఆ తర్వాత ఓ డబ్బీ తెరిచి, అందులో నుంచి రాగిరేకుతో చేసిన ఒక యంత్రాన్ని తీశాడు. కళ్ళకద్దుకొని, దాన్ని అదృష్టం చెప్పే కాగితాలకు ముందు భాగంలో వుంచి కుంకుమతో అలంకరించాడు. ఆ పూజా కుంకుమను తన నుదుట బొట్టుగా పెట్టుకొని, మిగిలిన సరంజామాను ఒక వైపు శుభ్రంగా సర్దాడు. రాగిరేకు యంత్రానికి నమస్కరిస్తూ "ఇవాళైనా పదిమందిని నా దగ్గరకు పంపించు అంబా, నాలుగు రూపాయలు ప్రసాదించు" అని ప్రార్థించాడు మనసులో. చెట్టుమీది ఆకులు గాలికి గలగల లాడుతూ రాలాయి.

ఆ ఊళ్ళో కల్లా పెద్ద సెంటరు అది. దాన్ని "కోర్టు సెంటరు" అని పిలుస్తారు. కారణం ప్రక్కనే కోర్టు వుండటం. సెంటరుకు ఒక పక్క కోర్టు అయితే, మరో ప్రక్క సినిమా హాలు వుంది. ఇంకో వైపు పెద్ద హోటలు. దానికెదురుగా పండ్ల దుకాణాల దగ్గర్నుంచి, రేడియో షాపుల దాకా వున్నాయి. అక్కడికి కాస్త దూరంలోనే రెండు హాస్పిటల్సు వున్నాయి. ఊళ్ళోని జనంతోనే కాకుండా, కోర్టుపనులమీద, వ్యాపార నిమిత్తం పట్నానికి వచ్చే పల్లెటూరి ప్రజల రాకపోకలతో ఆ సెంటరు కళకళ లాడుతుంటుంది.

హోటలుకు ముందున్న పెద్ద వేపచెట్టు, కోర్టులోవున్న రావిచెట్టు రోడ్డుమీద కలుసుకొని ఆ, ప్రాంతంలో నిల్చున్నవాళ్ళకి గొడుగులై నీడని ప్రసాదిస్తుంటాయి. వేపచెట్టు

చెప్పులు కుట్టేవాళ్ళకి, తాళాలు బాగుచేసేవారికి, మూలికలు అమ్మే కోయవాళ్ళకి, జోస్యాలు చెప్పే వారికి, బిచ్చగాళ్ళకి, రక్ష. ఆ వేప చెట్టుక్రింద ఆరు గజాల మేర సోమ నాథానిది. అతనే కారణంవల్లనైనా అక్కడికి రాకపోతే ఆ జాస్తమేరా ఖాళీగా వుండాల్సిందేగాని, ఎవరూ ఆక్రమించటానికి వీల్లేదు.

సోమనాథం ఎదురుగా వున్న టీ దుకాణం వైపు చూచాడు. అతను తన సరంజామాను సర్దుకోగానే, అక్కడి కుర్రాడు టీ పట్టుకొచ్చి యివ్వటం అలవాటు. అయితే రెండు నెల్లా డబ్బు బకాయి పడటంతో ఆ అలవాటు ఆగిపోయింది.

హొటలులో గాజుగ్లాసులు గల గల లాడుతున్నాయి. పెనంమీద దోసెలు "చుయ్ చుయ్" మని బాధతో మూలుగుతున్నాయి. "మసాలాదోసె-ఫిల్టర్ కాఫీ" లాంటి అరుపులు సోమనాథాన్ని వూరిస్తున్నాయి.

ఎండాకాలం ప్రథమ భాగం. అప్పుడప్పుడే వడగాల్పులు మొద లవుతున్నాయి. పనుల మీద మనుష్యులు రావడం మొదలయింది. వచ్చే పోయే వారివైపు ఆశగా చూస్తున్నాడు సోమనాథం. కడుపులో పేగులు కరకరలాడుతున్నాయి. కడుపునిండా తిని ఎన్నిరోజులయిందో అని అనుకుంటుండగా ఎవరో తనవైపు ఆసక్తిగా చూస్తూ వెడుతున్నట్లు కని పెట్టేడు

"అదృష్టం బాబూ ... మీ అదృష్టం తెలుసుకోండి. చిలక చెప్పే జోస్యం తెలుసుకోండి. కోర్టులో కేసు గెలుస్తావో లేదో, పరీక్షలో ప్యాసవుతావో లేదో, అనుకొన్న పనులు అవుతాయో లేదో, చిలక చెప్తుంది బాబూ-అబ పలుకుతుంది- మీ మనసులోని ప్రశ్న ఈ చిలుక నోటి ద్వారా తెల్సుకోండి. రండి బాబూ ... రండి."

వెడుతున్న పెద్దమనిషి ఆగేడు.

"ఆలోచించండి బాబూ. అదృష్ట జాతకులు మీరు. చిలక జోస్యం తెలుసుకోండి. బాబుగారిని రమ్మని పిలువు చిలకమ్మా!"

"రాం ... డి ... రాం ... డి ..."

చిలకమ్మ చిలక పలుకులు పలికింది.

పెద్దమనిషి సోమనాథం దగ్గర కొచ్చాడు.

"బాబుగారిని కూర్చోమని చెప్పు చిలకమ్మా."

"కూ ... చోం ... డి ... కూ ... చోం ... డి ... బాబూ ..."

తటపటాయిస్తూనే ముణికాళ్ళ మీద కూర్చున్నాడా పెద్దమనిషి.


"ఏం బాబూ? ఓ అర్ధరూపాయి అంబ పాత్రంమీద వుంచండి. మీ మనసులోని మాటను, అంబ చిలక ద్వారా చెబుతుంది. అవునా చిల కమ్మా?"

"అవును ... అవును ..." చిలక నాజూగ్గా తలతిప్పింది.

కర్ధరూపాయా?' పెద్దమనిషి లేచాడు.

'లేవకండి బాబూ. మీ మొహంలో అదృష్టరేఖ కన్పిస్తోంది. మీ రనుకొన్నపని అయి తీరుతుంది.'

'అయితే కేసు నా పక్ష మవుతుందా? శిపాయి దగ్గరికి లేచిపో



యిన సుబ్బులు నాదగ్గరికొస్తుందా?' ఆత్రంగా అడిగాడు పెద్దమనిషి.

'మీ పెళ్ళాం మీ దగ్గరికి గాకుండా ఎక్కడికి పోతుంది బాబూ?'

'పెళ్ళాం! అయితే సుబ్బులు నాకు పెళ్లాం అవుతుందా?'

సోమనాధానికి కేసు అర్ధమయింది 'తెల్సుకోండి బాబూ. చిలక నడిగి తెలుసుకోండి. అయ్యగారి

అదృష్టం చెప్పాలియ చిలకమ్మా-'

'చె...ప్తా...ను...చెవుతాను..?' ముద్దుముద్దుగా అంది చిలకమ్మ.

'పావలా యిస్తా. చెప్పింది నిజమైతే సాయంత్రం పది రూపాయలిస్తా.'

'దేవి యంత్రం మీద ఆ కానుక నుంచి మీరిలా కూర్చోండి.'

పెద్దమనిషియంత్రంమీదపావలా నుంచి కూర్చున్నాడు.

'అంబా ... చిలకలో ప్రవేశించావా జగదంబా...' పంజరంలో చిలక తలవూపింది – ప్రవేశించానన్నట్లు.

'ఈ పెద్దమనిషి నీ భక్తుడు. అదృష్టం తెల్సుకోవాలనుకొంటున్నాడు. అనుగ్రహించి అతని అదృష్టం చెప్పు అంబా... జగదంబా...'

సోమనాధం పంజరం తలుపు తీశాడు. చిలక ఎగురుకుంటూ తల వూపుకొంటూ బయటకొచ్చింది. పెద్దమనిషి ఎదురుగా నిల్చుని కాస్సేపు అతని మొహంలోకి చూచింది.

'కదలకు బాబూ–అంబ నీ అదృష్టాన్ని చిలక కళ్ళల్లోనుంచి నీ మొహంలో చూస్తోంది' సోమనాధం హెచ్చరించాడు పెద్దమనిషిని.

చిలక చెంగు చెంగున ఎగురుకొంటూ చప్పటి మీద నున్న కాగితాల కట్టలదగ్గరి కొచ్చింది. ఒకటి రెండు కాగితాలను ముక్కుతో తీసి మళ్ళీ పెట్టేసింది. ఆవరి సారిగా ఒక కాగితం కట్టను బయటికితీసి, ముక్కుతో దాన్నలాగే పట్టుకొని తీసుకెళ్ళి ఆ పెద్దమనిషి చేతిలో పెట్టింది. ఆ తర్వాత యంత్రం దగ్గరికెళ్ళి పావలా కాసును ముక్కున కరుచుకొని సుతారంగా నడిచి పంజరంలో కెళ్ళి బందీ అయింది.

'చిలక ఏమీ చెప్పకుండా వెళ్ళిందేం?'

'అన్నీ చెప్తుంది బాబూ – మీ అదృష్టాన్ని ఆ కాగితంలో వ్రాసి మీ చేతిలో పెట్టింది. చదువుతారా? చదివి చెప్పమంటారా?'

'చదివి చెప్పు' పెద్దమనిషి కాగితాన్ని సోమనాధానికిచ్చి ఆత్రుతగా చూస్తున్నాడతని మొహంలోకి.

'నువ్వు అదృష్టవంతుడివి. అనుకొన్న పనులన్నీ సవ్యంగా అవుతాయి. కాలయాపన కావటం మీ మేలుకే కాని కీడుకుకాదు. కోరుకొన్న కోర్కెలు తీర్తాయి.'

ఓరకంటితో పెద్దమనిషి వైపు చూచాడు సోమనాధం. అతని మొహం చాటంత అయింది.

'కొన్నాళ్ళుగా శనిగ్రహం మిమ్మల్ని పట్టి పీడిస్తోంది. ఆ శని మిమ్మల్ని త్వరలో వదులుతుంది. కోరికలీడేరి సుఖపడ్తారు.'

చదవటం ముగించి పెద్దమనిషి వైపు చూచాడు సోమనాధం.

'అయితే శివయ్యగాడు భస్మాదన్నమాట!'




లేదు సోమనాధం. కళ్ళు తెరిదాక అతని కళ్ళకంతా చీకటిగా కన్పించింది. ఇటూ బయటూ విలువ లేక పోవటంతో తను చేసిన పొరపాటు ర్థమయింది. కానీ కాలం మించి పోయింది. చేయటానికి పనెవరూ యివ్వలేదు-తనకి చాతకాదు కనుక. తండ్రి మిగిల్చిపోయిన గ్రంథాలను అర్థం చేసుకొనేశక్తిని అతను సంపాదించలేడు. దిక్కుతోచక - మనస్తాపంతో కుమిలిపోయాడు కొన్నాళ్ళు

అ రోజు ... తల్లి చనిపోయిన మరుసటి రోజు - భవిష్యత్తు అంధకారం కాగా, సమస్యలు తలలో సాలీడులు కాగా-తిరిగి తిరిగి అప్పు దొరక్క-రేపు గడిచే మార్గం ఎరక్క యింటికొస్తున్నాడు

"అదృష్టం-అదృష్టం తెల్సుకోండి బాబూ భవిష్యత్తు తెలుసుకోండి!"

మొట్టమొదటి సారిగా సోమనాధానికి తన భవిష్యత్తుపై ఆశకలిగింది. అదృష్టం తెల్సుకోవాలన్న ఆలోచన వచ్చింది చిలక జోస్యం దగ్గరికి నడిచాడు. జేబులు తడుముకొంటే పది పైసలు కనిపించాయి.

త్వరలో అదృష్టం కలిసివస్తుందని, కష్టాలు గట్టెక్కుతాయని చిలక జోస్యాన్ని విని, ఆశతో, తృప్తితో యింటికొచ్చాడు.

"అప్పు దొరికిందా?" అంది భార్య. తల అడ్డంగా తిప్పాడు. తల్లి ఉత్తర క్రియ ఎలా జరిపించాలో అర్థంకాలేదిద్దరికీ.

భార్య మెళ్లో మిగిలిన ఒక్క గొలుసుతో తల్లి ఉత్తరక్రియలు జరిగిపోయాయి.

ఆ యింటి ఈ యింటి పని చేయటానికి భార్య సిగ్గుపడటంతో, సోమనాథంలోని మనిషి పూర్తిగా మేల్కొన్నాడు. అతనిలోని పౌరుషం విజృంభించింది. చిలక జోస్యం గుర్తుకొచ్చింది 'నా కష్టాలు గట్టెక్కుతాయ్' అన్న చిలక మనిషి మాటలు గుర్తుకొచ్చాయి. కానీ ఎప్పటికి గట్టెక్కుతాయో అతని కా మాటలు నమ్మబుద్ధి కాలేదు. చటుక్కున ఓ ఆలోచన తట్టింది.

వెళ్ళి ఒక చిలకని, పంజరాన్ని కొన్నాడు. చిలక్కి చిలక పలుకులు నేర్పాడు. చేయాల్సిన పనులు తర్ఫీదిచ్చాడు ఎందరో అదృష్టాలో కాగితాలమీద, కాస్త మాటల తేడాతో ఒకేవిధంగా వ్రాసి తయారు చేసుకొన్నాడు. మంచిరోజు చూసుకొని ఆ ఊరితో బంధం తెంచుకొన్నాడు.

"ఓయ్- మాట్లాడవేంటి?" ఉలిక్కి పడ్డాడు సోమనాథం. ఎదురుగ్గా నిలబడివున్న ఓ వ్యక్తి అడుగుతున్నాడు- "జ్యోతిష్యం చెప్తావా?" ఆ వ్యక్తి మొహంలో ఏదో ఆందోళన, ఆత్రుతా కనిపిస్తున్నాయి.

"అంబ చెప్తుంది చిలకలో అంబ చెప్తుంది బాబూ అడగండి బాబూ- అడిగి తెల్సుకోండి-

"హాస్పిటల్‌లో దానికి ఆపరేషన్ సవ్యంగా జరుగుతుందా? అది బ్రతుకుతుందా? చెప్పమను చిలకను- రూపాయినోటు విసిరేస్తూ అన్నాడు ఆ వ్యక్తి.

భార్య.... బ్రతకట.....! సోమనాథం గుండె కొట్టుకొంది. తన భార్య....తన సీత - తన కొడుకు సత్య.....అతని బుర్రలో ఆలోచనలు గిరగిరా తిరగసాగేయి. ఎదురుగా రూపాయినోటు రెపరెపలాడింది. ఆలోచనలు నణిచిపెట్టి రూపాయిని తీసుకొని యంత్రం మీద వుంచాడు.

చిలక బయటికొచ్చింది. ముక్కుతో కాగితాన్ని తీసింది. రూపాయినోటుతో పంజరంలో కెళ్ళింది. తలుపులు మూసుకొన్నారు.

చిలక యిచ్చిన కాగితాన్ని ఆ వ్యక్తే మడతవిప్పి చదువుకొన్నాడు. "పట్టిన పీడవదలిపోతుంది. అదృష్టం కల్సివస్తుంది. అనుకొన్న విషయాలు సాధిస్తావు. మీ సంసారం ఆనందంతో కళకళలాడుతుంది."


"నా భార్య సంగతి లేదేం?"

"పీడ వదుల్తుంది. సంసారం ఆనందంతో కళకళలాడుతుంది. అంటోంది. చిలక ముక్కులోని అంబ" సోమనాథం జవాబిచ్చాడు.

"అంటే నా భార్య బ్రతుకుతుందనేనా"

"అలాగే అంటోంది చిలకమ్మ."

"నా భార్య బ్రతుకుతుంది....నా భార్య బ్రతుకుతుంది ...." సంతోషంతో గొణుక్కుంటూ వెడుతున్న ఆ వ్యక్తి వైపలాగే చూస్తూ వున్నాడు సోమ



"నాథం".... అణచిపెట్టిన ఆలోచనలు ఒళ్ళు విరుచుకొని ఉవ్వెత్తుగా లేచాయి.

తను ఆకలితో బాధపడుతూ కూడా వున్నకాస్తా తనకు పెట్టి పడుకొనే సీత, యివాళ ఆకలి జబ్బుతో బాధ పడుతూ మందులేక మంచంలో పడింది. ముగ్గురు పుట్టిపోయాక మిగిలిన ఆ వొక్క నలుసూ, సత్యం, ఆకలికి నకనకలాడుతూ "అమ్మా" అన్నం అంటూ ఆమెను అర్థిస్తున్నాడు. "వస్తాడు బాబూ మీనాన్న బియ్యం తీసుకొస్తాడు వండిపెడతాను" అంటు సరిచెప్తోంది సీత హీనస్వరంతో .... సోమనాథం మనసు బాధతో మూలిగింది. హృదయం "సీతా....సత్యం" అంటూ తల్లడిల్లింది.

చిలక పంజరాన్ని చేతపట్టి, వూరు వదిలిన్నాడు నిర్ణయించుకొన్నాడు — భార్య నింక ఇబ్బంధపెట్ట కూడదని. యిజానికి యిక్కడికొచ్చి జీవితాన్ని చిలక జ్యోతిష్యుడుగా స్థిరపర్చుకొన్నాక ఆమె నలాగే సాఫీగా నే, సాగిపోయింది కొన్నాళ్ళు.

పుట్టిన బిడ్డలు ముగ్గురు వరసగా పుట్టిపోవడంతో ఆ సంసారంలో తీరని బాధకు చోటు దొరికింది. మానసిక వేదనతో సీత ఆరోగ్యం దిగజారి పోయింది. ఆ తర్వాత పుట్టిన సత్యం రోగాలను వెంటపెట్టుకొనే పుట్టేడు. తల్లీకొడుకుల మందుల ఖర్చులు — ఆకాశాన్నంటుతూ పెరుగుతున్న ధరలు — తనవృత్తికి తరుగుతున్న విలువ—అతని స్థితిని తల్లక్రిందులు చేశాయి.

మూడు రోజులుగా సీత మంచాన పడింది. తనకు సంపాదనలేదు. ఎవ్వరికీ తిండిలేదు.

"తన భార్య బ్రతుకుతుందా ? తన భవిష్యత్తేమిటి ?" ఆలోచనతో అతనికి భయమేసింది. ఎవరికైనా అయితే ఆ ప్రశ్నలు తన్నడిగి తృప్తిపొందుతారు. కాని తానెవరి నడగటం ?

"నా భార్య బ్రతకాలి ... బ్రతుకు

డాక్టరు రాసిచ్చిన మందులతో బియ్యంతో కాని యింటి కెళ్ళకూడదు' అతని ఆశ నిర్ణయమై కళ్ళ ముందు నిల్చింది.

* * *

యన్. జి. ఒ ఖతుకులా సూర్యుడు క్రమంగా పడమట క్షీణిస్తున్నాడు. అంతంలోని అస్థిరంగా లోకి అవినీతి వ్యాపించినట్టు చీకటి లోకమంతటా వ్యాపించింది. ధరలు తగ్గుతాయేమోనన్న సామాన్య మానవుడి ఆశలా గుడ్డి దీపాలు వెలుగుతున్నాయి.

సోమనాథం బీడీ ముట్టించి పొగ జోరుగా వదలసాగాడు. హుషారుగా ఈలవేసుకొంటూ సరంజామాను సర్దుకోసాగాడు. పంజరం తీస్తుండగా "రామా ... ఆకలి ..." అంది దీనంగా చిలక.

జాలి వేసింది సోమనాథానికి. తలుపు తీసి బైటికి తీశాడు చిలకను. 'కొన్న కొత్తల్లో ఎంత బాగుండేది చిలక? ఎంత హుషారుగావుండేది? తిండిలేక బాగా చిక్కిపోయింది' అనుకొన్నాడు మనసులో.

"పాలు కావాలా? పండ్లు పెట్టనా?" అన్నాడు సోమనాథం ప్రేమగా. అది నిజమో, హేళనో అర్థం కాలేదు చిలక్కి. కళ్ళప్పగించి చూస్తోంది అతనివైపు

"ఇవాళ నువ్వెంతో కష్టపడ్డావు. నీ క్కావల్సినవన్నీ పెడ్తా. సరేనా" అంటూ మిగతా సామాను సర్దేసి, పంజరంలో చిలకనువుంచి, మూట చంకకు తగిలించుకొని పంజరాన్ని చేత పట్టుకొని బయలుదేరాడు.

సీతకు పళ్ళు కొన్నాడు. చిలక్కి పెట్టాడు తను టీ తాగుతూ చిలక్కి చిక్కటి పాలు తాగించాడు. మడులుకొని రేషన్ షాపువైపు నడవసాగాడు హుషారుగా.


"పది హేను రూపాయలు... అబ్బ ... పదిహేను రూపాయలు!"

"నిజమే! పదిహేనురూపాయలు ఒక్కరోజునఅతడుఅంతవరకేనాడూ సంపాదించలేదు. ఏ క్షణాన ఇవాళ బాగా సంపాదించాలన్న నిర్ణయానికి తను వచ్చాడో, ఆ క్షణాన్నే అదృష్టం తిరిగింది. ఊపిరి సలుపుకోనివ్వనంతమంది జనం. కోర్టుకేసులు-వ్యాపారం-పరీక్షలు - ఉద్యోగాలు- ఒకటేమిటి-రకరకాల సమస్యలవాళ్లు వచ్చారు. అడిగినంత యిచ్చి సంతృప్తిని కొనుక్కువెళ్ళారు.

తృప్తిగా ఆలోచించుకొంటూ నడుస్తున్న సోమనాథం చటుక్కున ఆగిపోయాడు ఎదురుగా ఇవాళ తన దగ్గరికి మొదట వచ్చిన పెద్ద మనిషి!

"ఏం? జ్యోతిష్యం బాబూ? నీ చిలక చెప్పేదంతా అబద్ధమేనా?" కటువుగా అన్నాడా పెద్దమనిషి.

"అబద్ధమా!" ఆలోచిస్తూ అన్నాడు సోమనాథం.




"ఆ శివయ్యగాడు కేసుగెల్చేడు"

"నన్నేం చేయమంటావ్?"

"ఓడిపోతాడని చెప్పిందిగా చిలకా?"

"శని వదుల్తుంది నీకు అదృష్టం వస్తుందన్నది."

"శనెక్కడ వదిలేదు? అదృష్టం ఎక్కడ వచ్చింది? కేసుపోయింది. డబ్బు పోయింది" అతని మొహంలో కోపం తాండవించింది.

"ఆవేశ పడకు బాబూ. చిలక చెప్పింది అబద్ధం ఎన్నటికీ కాదు. కేసుపోతేనేం? శివయ్య కేసు గెల్చినంత మాత్రాన బ్రతకాలని ఎక్కడుంది? నీ నుబ్బులు నీది కాదన్న అపనమ్మకం ఎందుకు?"

"అంటే శివయ్య చస్తాడా?"

"చిలక చెప్పిన మాట లేమిటో తెలుసుకో."

"అవును. శివయ్య ఛస్తాడు. నుబ్బులు నాదవుతుంది..." ఆశగా గొణుక్కుంటూ వెళ్ళాడా పెద్ద మనిషి.

సోమనాథం మొహం నల్లగా మారి చీకట్లో కలిసిపోయింది.

* * *

రేషన్ షాపు తెరిచేవుంది. జనం ఎవ్వరూ లేకపోవటం ఆశ్చర్యంగా వుంది! సోమనాథం లోపలికి వెళ్ళాడు.

కొత్త పన్నులు మీదపడ్డ సామాన్య మానవుడి మొహంలా కొట్టు వెలవెలా పోతూ నీరసంగా వుంది. కొట్లోవున్న ముగ్గురు ఉద్యోగస్తులు ఒకచోట చేరి నవ్వుకొంటూ కబుర్లు చెప్పుకొంటున్నారు.

"బియ్యం కావాలి, ఇస్తారా బాబూ?"

"లేవు."

"పోనీ గోధుమలు."

"లేవు."

"కనీసం జొన్నలు"

"ఏమీలేవు. స్టాకు లేదు" అన్న బోర్డు చూడలేదుటయ్యా! అన్నీ లేవని నూ నోట చెప్పించుకొంటేనే కాని తృప్తి లేదా ఏమిటి?"

"పోవ్వడకండి బాబూ, మూడు రోజు బట్టి తిండి లేదు."

"సరే... సరే... ఇక కట్టిపెట్టూ పో—"

'డబ్బిస్తాను బాబూ..." నోట్లు

---

అనావృష్టికి
గురియైన
మన దేశ ప్రజలకు
తోడ్పడండి

విరాళాలను
నగదురూపంలో కానీ
వస్తురూపంలో కానీ
ప్రధాన మంత్రి
కరువు సహాయకనిధి
క్యాబినెట్ సెక్రటేరియట్,
రాష్ట్రపతి భవన్,
న్యూ ఢిల్లీ—4 కు పంపండి.

DA 66/F 1

---

తీశాడు సోమనాథం. చిత్రంగా చూచారతన్ని ముగ్గురూ.

"అయితే డబ్బివ్వకుండా తీసుకుపోయే దారికూడా వుందా ఏమిటి?"

"డబ్బిస్తాట్ట – డబ్బు! డబ్బు మొహం చూడనివాడికి చెప్పినట్లు చెప్తున్నాడు!"

"డబ్బిస్తే సరుకు దొరుకుతుందనుకొంటున్నాడు పిచ్చోడు!"

వాళ్ళ నవ్వులు నాగుపాములై నాట్యం చేశాయి సోమనాథం ముందు! ఇన్నాళ్లూ అతను డబ్బుకే బాధ పడ్డాడు డబ్బుంటే తిండి దొరుకుతుందనుకొన్నాడు. కాని డబ్బున్నా, తిండిగింజలకోసం పాట్లు పడక తప్పదన్న విషయం మరచి పోయాడు.

"వెళ్ళు... వెళ్ళు... సరుకు రెండు రోజులు పోయాక వస్తుంది. అప్పుడు రా పో—"

తల వంచుకొని దీనంగా నడిచి వెళుతున్న అతన్ని పక్క షాపు వర్తకుడు కేకేసి పిల్చాడు.

"బియ్యం కావాలా?"

"ఊ..."

"డబ్బుందా?"

"ఉంటే యిస్తారా?"

"కిలో రెండు రూపాయలు. కావాలా?" రహస్యంగా అడిగాడా వర్తకుడు.




రెండు రూపాయలు! కిలో !. ... కిలో అంతే తమకో పూటకు సరిపోదు. తన తండ్రి రూపాయికి రెండు మానికలు కొనటం, తను రూపాయకు మానిక కొనటం గుర్తుకొచ్చింది సోమనాధానికి. "కాలం ఎంత మారింది!" అనుకొన్నాడు విచారంగా! ఎందుకు మారింది? ఎవరివల్ల మారింది?—అన్న ఆలోచన రాలేదతనికి!

"ఏం కావాలా? త్వరగా చెప్పు. మళ్ళీ ఎవరైనా చూస్తే మాట వస్తుంది—"

—బ్లాక్ మార్కెట్! చీకటి వ్యాపారం!! నిలువు దోపిడి!!!

అవసరం ముందు, ఆకలి ముందు నీతి నిలువునా తలవంచింది.

అన్యాయం, ఆశల ఎదుట, న్యాయం నాలుగు పల్టీలు కొట్టింది.

స్వార్థంతో పోరాడలేని నిజాయితీ సాష్టాంగ దండ ప్రణామం చేసింది.

వెలుగును చూచి చీకటి వికృతంగా నవ్వింది!

* * *

ఎంగిలి విస్తరాకు దగ్గర పేచీ వచ్చి రెండు కుక్కలు పెద్దగా అరుస్తూ కొట్టుకొంటున్నాయి. "అమ్మా—ఓ కవళం వేయి తల్లీ" అని ఎవరో బిచ్చగాడు దీర్ఘాలు తీస్తు

న్నాడు. ఎవరో ఓ స్త్రీ రోడ్డు పక్కన నిల్చుని వచ్చే పోయే వాళ్ళని 'వస్తావా' అని వయ్యారంగా అడుగుతోంది. పంపు దగ్గర నీళ్ళకోసం క్యూలు తీర్చారు కొందరు.

సోమనాథం చకచకా నడుస్తున్నాడు. ఊరికి చివరన అతని నివాసం. గమ్యం దగ్గిరకొస్తోంది. ఆత్రుత ఎక్కువ కాసాగింది.

'ఇంట్లో సీత ఎలా వుందో? సత్యం ఏం చేస్తున్నాడో?' ఇదే ఆలోచనలతో యిల్లు చేరేడతను.

'అమ్మా ఆకలి—' గడప తొక్కుతుండగానే సత్యం మాటలు విన్పించాయి.

'వచ్చానురా బాబూ, బియ్యం తీసుకొచ్చా. అన్నం వొండి పెడ్తా' అంటూ లోపలికెళ్ళాడతను.

'వచ్చారా...' అంటూ బాధగా మూలిగింది సీత.

సోమనాథం చేతిలో పంజరం నేల జారింది.

'ఏమిటి సీతా ఏమయింది? ఎలాగుంది?' భార్య దగ్గిరకెళ్ళేడతను.

పంజరంలోంచి బయటకొచ్చిన చిలక స్వేచ్ఛగా గాలి పీల్చి రెక్కలు 'టపటప' లాడించింది.

సీత మాట్లాడలేదు.

'ఇవిగో సీతా, నీకు పండ్లు. డాక్టరు రాసిచ్చిన టానిక్కు—'

సీత ఆశగా అతనివైపు చూడలేదు. నిరాశగా, నిస్సహాయంగా చూచింది. ఆ తర్వాత సత్యంవైపు చూచింది 'అమ్మా ఆకలే' అన్నాడు తల్లి స్థితి తెలుసుకోలేని వాడు.

సీత కళ్ళల్లోనుంచి నీళ్లురాలేయి

'ఏడవకు సీతా. అన్నీ తీసుకొచ్చాను. చూడు వొక్కమారు.'

సీత వాటిని చూడలేదు. ఇంటి కప్పులోనుంచి దేన్నో చూస్తూ అంది—'ఆకలి... భయం... అన్నం... సత్యం...'

అంతే. అవే చివరి మాటలు! 'సత్యం' అనేమాట సగంలో వుండగానే ఆమె కళ్లు మూసింది.

ఎందరి భవిష్యత్తులనో చెప్పిన సోమనాథం, తన భార్య యిలా చనిపోవటాన్ని ఊహించలేదు. రెండు నిమిషాలు నమ్మలేదు. భార్య చనిపోయిన మాట సత్యము అన నమ్మకం కలగగానే అతని గుండె బద్దలయింది.

'సీతా...సీతా...' అంటూ ఆక్రోశించాడు సోమనాథం.

'ఆకలీ...ఆకలీ...' అని బిగ్గరగా అరిచింది అయిదేళ్ళ దిగంబర సత్యం అంతరాత్మ.

'రామా...రామా...' అంటూ కిందపడ్డ పండును ముక్కున కరుచుకొని ఎగిరిపోయింది చిలకమ్మ!

***